ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 19 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

– ఐడీఓసీతో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహణ

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజావాణికి 208 దరఖాస్తుల రాక



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -18 (ప్రజాజ్యోతి) జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని



## బిసిల అభ్యున్నతికి ... ప్రభుత్వం కట్టుబడి ఉంది

కరీంనగర్ బ్యూరో,మే 18(: ప్రజాజ్యోతి ) మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులై తొలిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన బొమ్మ శ్రీరామ్ కు కాంగ్రెస్ నాయకులు, కాపు సంఘ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. నగర శివారులోని ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద స్వాగతం తెలిపిన అనంతరం భారీ ర్యాలీగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా గార్డెన్‌కు చేరుకున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మాన సభకు మంత్రులు పొన్నం ప్రభాకర్అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యేలుమేడిపల్లి సత్యం ,కవ్వంపల్లి సత్యనారాయణ,మక్కాన్ సింగ్ ఠాగూర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బలహీన వర్గాల నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి, శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, బీసీ సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

## హత్య కేసులో సంచలన తీర్పు

పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష

నేరం చేస్తే శిక్షలు తప్పవు, శిక్షలతోనే సమాజంలో మార్పు

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



బోయినిపల్లి, మే18( ప్రజా జ్యోతి):బోయినిపల్లి మండలం పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారునిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. బోయినిపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు. ఇట్టి విషయం నచ్చని

## అక్రమ ఇసుక రవాణా భయం.. ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

కరీంనగర్ క్రైం,మే 18,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీసుల వాహనాల తనిఖీల సమయంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుంటారనే భయంతో వేగంగా పారిపోతూ ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున దుర్శేడ్ గ్రామ శివారులో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున కరీంనగర్ రూరల్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో దుర్శేడ్ గ్రామంలోని గోపాల్‌పూర్ ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తూరి చందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి

–ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



# పాత దూరదర్శన్ బంగ్లా స్థానంలో ఆధునిక గ్రంథాలయం

-డిజిటల్ హంగులతో విద్యార్థులు, నిరుద్యోగులకు సరికొత్త జ్ఞాన కేంద్రం



పెద్దపల్లి ప్రతినిధి. మే 18 ప్రజా జ్యోతి: పెద్దపల్లి పట్టణంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఆధునిక వసతులు కల్పించే దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక పాత ఐబీ గెస్ట్ హౌస్ సమీపంలో గత కొంతకాలంగా గ్రంథాలయంగా ఉపయోగంలో ఉన్న చారిత్రాత్మక 'దూరదర్శన్ బంగ్లా' భవనాన్ని అధికారులు జేసీబీ యంత్రాలతో కూల్చివేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ఈ పాత భవనం స్థానంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన సరికొత్త జిల్లా/శాఖ గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మారుతున్న డిజిటల్ యుగానికి అనుగుణంగా కొత్త గ్రంథాలయాన్ని పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం. కంప్యూటర్ ల్యాబ్‌లు, హైస్పీడ్ వై-ఫై సౌకర్యం, ఇ-బుక్స్, ఆన్‌లైన్ జర్నల్స్ అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువుకునేలా అన్ని వసతులు కల్పించనున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత పోటీ పరీక్షల కోసం పట్టణానికి వస్తుంటారు. వారికి ప్రశాంత వాతావరణంలో చదువుకునేందుకు విశాలమైన స్టడీ హాళ్లు, ప్రత్యేక రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. గ్రూప్స్, సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన తాజా పుస్తకాలు, దినపత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచనున్నారు. అదనంగా స్వచ్ఛమైన తాగునీరు, ఆధునిక శౌచాలయాలు, మెరుగైన గాలి, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలతో పాటు అవసరమైతే ఏసీ వసతిని కూడా కల్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకప్పుడు దూరదర్శన్ కేంద్రంగా, ఆపై గ్రంథాలయంగా ఎందరికో జ్ఞానాన్ని పంచిన ఈ ప్రదేశంలో ఆధునిక జ్ఞాన దేవాలయం రూపుదిద్దుకోనుండటంపై స్థానిక విద్యార్థులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అవినీతి నిరూపించండి.. లేదంటే పరువు నష్టం దావా వేస్తా

- రాజకీయంగా ఎదుర్కోలేకనే తప్పుడు ఆరోపణలు
- సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్



సుల్తానాబాద్. మే 18: (ప్రజా జ్యోతి) తనపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే తన అవినీతిని నిరూపించాలని సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ సవాల్ విసిరారు. సీడ్స్ విక్రయాల వ్యవహారంలో తనపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, రాజకీయంగా ఎదుర్కోలేక అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. సోమవారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో డైరెక్టర్లు, సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. గత 13 సంవత్సరాలుగా రైతు సేవలో కొనసాగుతూ మచ్చలేని నాయకుడిగా ప్రజల మన్ననలు పొందానని, తన ప్రజాదరణను చూసి రాజకీయ ప్రత్యర్థులు ఓర్వలేక ఆరోపణల రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక వ్యక్తిగతంగా తన ప్రతిష్ట దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని, లేకపోతే పరువు నష్టం దావా వేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఇప్పటికే న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే చట్టపరంగా ముందుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. సీడ్స్ విక్రయాల వ్యవహారంలో సహకార సంఘానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ అధికారులు విచారణ చేపట్టారని, ఒక రైతు వద్ద అయినా తాను సీడ్స్ విక్రయించి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సహకార సంఘ అభివృద్ధి విషయంలో తాము చేసిన కృషిని ప్రజలు గమనించారని, గతంలో రూ.7 కోట్ల టర్నోవర్ స్థాయిలో ఉన్న సంఘాన్ని ప్రస్తుతం రూ.40 కోట్ల స్థాయికి తీసుకువచ్చామని తెలిపారు. ఆడిట్‌లో సి గ్రేడ్‌లో ఉన్న సంఘాన్ని క్రమంగా అభివృద్ధి చేసి ఏ గ్రేడ్ స్థాయికి తీసుకెళ్లామని చెప్పారు. ప్రస్తుతం సంఘం రూ.25 లక్షల లాభాల్లో కొనసాగుతోందని, రైతులకు రూ.75 లక్షల డివిడెండ్ పంపిణీ చేశామని వెల్లడించారు. సంఘానికి రూ.2 కోట్ల నష్టం కలిగించారని చేస్తున్న ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని, వాటిని కూడా ఆధారాలతో నిరూపించాలని సవాల్ చేశారు. ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించేందుకు ఉద్దేశపూర్వకంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూర్బన్ నిధుల వినియోగంలో అనేక లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. రైతులకు ఉపయోగపడే విధంగా గోదాములు, షెడ్లు, మౌలిక వసతుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. జిల్లాలో ఉన్న 20 సహకార సంఘాల్లో సుల్తానాబాద్ సంఘం ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. రైతులకు సేవలందించడమే తమ లక్ష్యమని, సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు కూకట్ల ఓదెలు, సుగుణాకర్, బండ గోపాల్, లచ్చయ్య, కమలమ్మ, గెల్లు పద్మ, సురేష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, మహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్ మే 18 (ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎడ్ల జోగిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. సోమవారం జోగిరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. జోగిరెడ్డి మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారికి సానుభూతిని వ్యక్తం



చేశారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, పార్టీ నాయకులు పోలు రాము, రమేశ్, నగునూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం – సీఐ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి:



ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్, ఐటీఐ కళాశాల పరిసర ప్రాంతాల్లో పెద్దపల్లి పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా అనుమానాస్పద కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా ప్రయాణికుల సామాన్లు, అనుమానిత ప్రాంతాలు, నిర్జన ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల భద్రతే లక్ష్యంగా కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతర తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నేరాల నియంత్రణతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం చేయాలి

– బందుకు సహకరించాలని తహసిల్దార్, ఎస్సైలకు ముందస్తు వినతి

– గంభీరావుపేటలో బంద్ పోస్టర్ ఆవిష్కరణ



గంభీరావుపేట మే 18 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున ఏఐఓసిడి ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ ను విజయవంతం చేయాలని మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశం, ఈరవేణి సంజీవ్ పిలుపునిచ్చారు. మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. బంద్ పురస్కరించుకొని ముందస్తుగా తహసిల్దార్, ఎస్ఐలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆన్లైన్ మందుల విక్రయాల ద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు తదితర మందులు నేరుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధిక డిస్కౌంట్లతో ఆన్లైన్ వ్యాపారం చేస్తూ మెడికల్ షాప్ లపై జీవనాధారం కొనసాగిస్తున్న పలువురు చిన్న వ్యాపారాలు ఆన్లైన్ వ్యాపారం ద్వారా రోడ్డున పడే అవకాశాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వాటిని నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వ్యాపారంపై ఉన్న రెండు జీవోలు తక్షణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ బందుకు సహకరించాలని కోరారు. నిత్యం బీపీ, షుగర్ తదితర మందులు వాడే ప్రజలు ముందస్తుగా మందులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల మెడికల్ అసోసియేషన్ చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 22న జాబ్ మేళా

**-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



పెద్దపల్లి ప్రతినిధి, మే -18 ప్రజా జ్యోతి:జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్‌పే కంపెనీలో మొత్తం 50 బిజినెస్ డెవలప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని, వయస్సు 18 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు. కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ. 18 వేల నుండి రూ. 22 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు పెద్దపల్లి, రామగుండం, జమ్మికుంట, మంథని, కాళేశ్వరం, కాటారం, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మే 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వం దృష్టికి ఆశా వర్కర్ల సమస్యలు:ఎమ్మెల్యే సత్యనారాయణ



తిమ్మాపూర్ మే 18 ( ప్రజాజ్యోతి ) :- ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్ లో ఆశా వర్కర్లు అందించిన వినతిపత్రాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాటాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడమే కాకుండా న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు తనవంతు తోడ్పాటు నందిస్తానన్నారు. ఇదిలా ఉండగా,రాష్ట్రంలో సుమారు ఇరవై ఎనిమిది వేల మంది ఆశా వర్కర్లు గత ఇరవై సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నామని, ఇప్పటి వరకు వేతన స్థిరీకరణ చేయని కారణంగా అన్యాయానికి గురవుతున్నామని, పద్దెనిమిది వేయిలకు వేతనాలు పెంచాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు వేతనాలు పెంచడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశావర్కర్లు కోరారు. అంతేకాకుండా యాభై లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ. ఐదు లక్షలు చెల్లించాలని, ఆదివారం సెలవుదినంగా ప్రకటించాలని, పండుగలకు సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, ఆశాలకు పనిభారం తగ్గించాలని, పారితోషికం లేని పనులు చేయించకూడదని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫాం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సారిక, తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు రజిత తోపాటు సుమారు యాభై మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కాపాడాలని గ్రామస్తుల పోరాటం

**..ట్రాక్టర్ల ద్వారా వందలాది మందితో కలెక్టర్ కార్యాలయానికి**

**..గ్రామ పంచాయతీ భూమిలో అక్రమ నిర్మాణాలంటూ ఫిర్యాదు**



పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి: సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామ శివారులోని గ్రామ పంచాయతీ భూమిని కబ్జా కోరల నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వందలాది మంది గ్రామస్తులు ట్రాక్టర్లపై పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ శివారులోని సర్వే నంబర్లు 221/2, 221/4లో సుమారు 101 ఎకరాల 35 గుంటల ప్రభుత్వ భూమిపై కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామానికి చెందిన ఈ భూమిని గైర్హాజరు పట్టాల పేరిట కొందరు వ్యక్తులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలకు, ముఖ్యంగా పశువుల మేతకు ఉపయోగపడుతున్న ఈ భూమిలో చెట్లు, గుట్టలు, రాళ్లు, బర్రెల మైదానాలు ఉన్నాయని తెలిపారు. దశాబ్దాలుగా గ్రామ సమాజం వినియోగిస్తున్న భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి సంబంధించిన రికార్డుల్లో గతంలోనే వివాదాలు ఉన్నాయని, 1983లో అప్పటి తహసీల్దార్ ఆదేశాల మేరకు కొంతమందికి లోన్ కో-ఆపరేటివ్ జాబితాలో పేర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం 1993లో కూడా పలు మార్పులు చోటుచేసుకున్నాయని, ప్రస్తుతం అదే ఆధారంగా కొందరు రిజిస్ట్రేషన్లు చేసుకుని భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. .కలెక్టర్ కార్యాలయం ఎదుట ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున గ్రామస్తులు చేరుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. "గ్రామ భూమి గ్రామానికే చెందాలి", "కబ్జాదారులను అడ్డుకోండి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ సత్వర స్పందన

**-ఇద్దరికి తక్షణమే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేత**

**-కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -18 (ప్రజాజ్యోతి) ఇద్దరు దివ్యాంగుల ఇబ్బందులను చూసి చలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించారు. వారి సమస్యకు పరిష్కారం చూపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్, ముస్తాబాద్ మండలం గూడెం కొమిరే పరశురాములు అనే దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి పని నిమిత్తం వచ్చారు. వారిని చూసిన జిల్లా కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. తాము పనులపై బయటికి వెళ్లేందుకు, పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారి ఇద్దరికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్ష శిబిరం



చొప్పదండి, మే 18 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యుల పిల్లలకు, ఆడోలెసెండ్ బాలికలకు ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించారు. డయాబెటిస్ మిల్లీటస్, రక్తహీనత, బిఎంఐ, రక్త పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత పై, అనీమియా పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీ కీర్తన, సురేందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మానస, సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్వైజర్లు శ్రీదేవి, జాకీర్ పాల్గొన్నారు.

## 20న ఆల్ ఇండియా మెడికల్ షాపుల బంద్



కోనరావుపేట, మే 18(ప్రజాజ్యోతి) ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌కు ప్రజలు సహకరించాలని కోనరావుపేట మండల మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, కోరారు. మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు సమావేశమై బంద్‌కు మద్దతు ప్రకటించారు. మూడు ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఒక్కరోజు బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కె ప్రశాంత్ రెడ్డికి, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, గంగాధర్, సమ్మయ్య, దామోదర్, లక్ష్మీరాజం, మధుకర్ రెడ్డి, రాములు, లక్ష్మీకాంతం, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి:అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన పడాల పద్మ రెండవ కూతురు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు తీసుకునేందుకు ఆధార్ నెంబర్ తీసుకోవడం లేదని దీనికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మీసేవ రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శ్రీరాంపూర్ మండలం భీమారం పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రమ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అర్హత పరిశీలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 107/బి/2/2 లో మూడు ఎకరాల విస్తీర్ణం భూమి ఉందని ఇక్కడ కాల్వ లేకున్నా ఉన్నట్లు చూపుతూ 47 గుంటల భూమి మా పేరు నుంచి తొలగించారని దీని సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి'కి 269 దరఖాస్తులు



కరీంనగర్ బ్యూరో, మే18(ప్రజాజ్యోతి) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 187 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 56 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 26 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా జిల్లాలో 269 దరఖాస్తులు సమర్పించారు.

# హత్య కేసులో సంచలన తీర్పు

పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష

నేరం చేస్తే శిక్షలు తప్పవు, శిక్షలతోనే సమాజంలో మార్పు

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



బోయినిపల్లి, మే18(ప్రజా జ్యోతి):బోయినిపల్లి మండలం పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10)మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారునిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. బోయినిపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు. ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు. ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు. అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కుమార్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు. శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినిపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సురేష్, రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

-10 సెం.మీ బ్రాడ్ లిగామెంట్ ఫైబ్రాయిడ్‌ను తొలగించిన వైద్యులు

-త్వరలో లేజర్ సర్జరీ సేవలు ప్రారంభం: సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి:జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన 38 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపునొప్పి, మూత్ర విసర్జనలో ఇబ్బందులతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించగా వైద్యులు విజయవంతంగా క్లిష్ట శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో గర్భసంచి కుడివైపున పేగులు, మూత్రాశయం మధ్య సుమారు 10 సెం.మీ పరిమాణంలో బ్రాడ్ లిగామెంట్ ఫైబ్రాయిడ్ గడ్డ ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా తొలగించడం కష్టమైన ఈ గడ్డను జిల్లా ఆసుపత్రి నిపుణులైన వైద్యుల బృందం ఆధునిక వైద్య విధానంలో హిస్టరెక్టమీతో పాటు క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి విజయవంతంగా పూర్తిగా తొలగించింది. ఈ శస్త్రచికిత్సలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ స్వయంగా పాల్గొనగా, జనరల్ సర్జన్ డాక్టర్ కుమారస్వామి, గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ కృష్ణవేణి కీలక పాత్ర పోషించారు. విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేసిన వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో త్వరలో పైల్స్, ఫిస్టులా వంటి కింది భాగ సంబంధిత వ్యాధులకు లేజర్ సర్జరీ సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో పరీక్షలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆసుపత్రిలో సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత లేదా ఇతర సేవల విషయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ఏవైనా ఇబ్బందులు ఎదురైనా వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఒ లేదా నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని సూచించారు. లేకపోతే కంప్లైంట్ బాక్స్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే అన్ని సేవలు పూర్తిగా ఉచితమని, ఎవరూ ఎటువంటి లంచాలు ఇవ్వవద్దని డాక్టర్ కె. శ్రీధర్ స్పష్టం చేశారు.



# కరీంనగర్ జిల్లాలో 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

-రూ.237 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

-రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు

-వచ్చే వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం

-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




కరీంనగర్ బ్యూరో, మే 18 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, వచ్చేవారం లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్దేశించామని, ఇప్పటి వరకు రైతులకు 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 3.61 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3 లక్షల ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు. వచ్చిన ధాన్యం నుండి ఒక లక్ష 58 వేల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ఉన్నామని అన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమించాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారాలు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం లోడు పూర్తయిన ప్రతి వాహనం 24 గంటల్లోగా మిల్లులో అన్లోడ్ అయ్యేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎక్కువ పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేస్తూ ఇంటర్మీడియట్ గోదాములను స్టోరేజీ కోసం వినియోగించాలని సూచించారు. మిల్లర్లకు అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని, అదే రీతిలో రబీ ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లు అధికారులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తనీయవద్దని అన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 50% కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో ముందున్నామని తెలిపారు. వారం రోజుల్లోనే 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మరో వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపుల విషయంలోనూ జిల్లా ముందు వరుసలో ఉందని తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఒక లక్ష 58 వేల 382 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు 78% ఆన్లైన్లో నమోదు పూర్తయిందని తెలిపారు. 88% ధాన్యం మిల్లర్లు స్వీకరించారని అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, రైస్ మిల్లులు, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వేములవాడ దస్తావేజు లేఖ రుల పట్టణ నూతన అధ్యక్షు డి గా పంపరినాగరాజు



వేములవాడ , మే ,18: ప్రజాజ్యోతి. వేములవాడపట్టణంలోసోమవారం రోజున వేములవాడ పట్టణ దస్తావేజు లేఖరుల సంఘం నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజును సంఘ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. రైటర్స్ వృత్తికి గౌరవం పెరగడంతో పాటు, కార్యాలయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సంఘ సభ్యుల ఐక్యతతో డాక్యుమెంట్ రైటర్స్ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పని చేస్తానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా సోమినేని మహేష్, నేరెళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పలమారి అనిల్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా కొమ్మనపల్లి రాజశేఖర్ , క్యాషియర్ గా తోట క్రాంతి కుమార్, క్రీడల కార్యదర్శిగా గాజుల నరేష్, కార్యవర్గ సభ్యులు జోగం శరత్,అద్దంకి రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణిలో ఓ వృద్ధురాలి ఆవేదన

## తన మరిది కుమారుడి నుంచి రక్షించాలని కలెక్టర్ కు వినతి



కరీంనగర్ టౌన్ మే 18 ప్రజా జ్యోతి గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన వృద్ధురాలు వేల్పుల రాధమ్మ తన ఇంట్లో ఆశ్రయం కల్పించిన మరిది పెద్ద కుమారుడు వేల్పుల వెంకటేష్ ప్రస్తుతం నా ప్రాణాలకు ముప్పుగా మారాడని, అతడిని వెంటనే నా ఇంటి నుంచి పంపించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా కు పునర్వినతి అందజేసింది. నెల రోజుల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. నా భర్త చనిపోయాక అతని పేరు మీద ఉన్న డబ్బులు తీసుకునేందుకు నామిని సంతకం కావాలని చెప్పి నాతో ఒక బాండ్ పేపర్ పై వేలిముద్రలు తీసుకున్నాడు. తీర అది వేరేవారితో చదివిస్తే దత్తత అని రాయించుకున్నట్లు తెలిసింది. అలా మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. నాకు తెలవకుండా తన ఆధార్ కార్డులో నా భర్త పేరు మార్చుకున్నట్లు తెలిసింది. ఇప్పుడు ఉన్న తన ఆస్తిని తన పేరున రాయాలని ఒత్తిడి చేస్తూ, మానసిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నాడని, ఒక సందర్భంలో దాడికి కూడా ప్రయత్నించాడని రాధమ్మ తెలిపారు. లీగల్ నోటీసులు పంపిస్తా అంటూ మానసిక వేదనకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో భూమి విక్రయించిన విషయంపై కూడా బెదిరింపులకు పాలపడుతున్నట్లు తెలిపింది. తనతో పాటు నా భూమి కొనుగోలు చేసిన ముస్కు లక్ష్మి, వేల్పుల శ్రీనివాస్ కుటుంబాలకు కూడా ప్రాణహాని ఉందని పేర్కొంది. తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని, అతడిని వెంటనే నా ఇంటి నుంచి ఖాళీ చేయించాలని వేడుకుంది.

# కరీంనగర్ లో బీఆర్ఎస్ నిరసన




కరీంనగర్ టౌన్, మే 18(ప్రజాజ్యోతి ) కరీంనగర్, మే 18: కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద భారీ ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం బండి సంజయ్‌కు సంబంధించిన ఫ్లెక్సీని దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకుల చేతుల్లోని ఫ్లెక్సీని బలవంతంగా లాక్కోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. మైనర్ బాలికకు న్యాయం జరగాలంటే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధాని నరేంద్ర మోది ఆయనను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

## స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ



కరీంనగర్ టౌన్, మే 18 (ప్రజాజ్యోతి ) నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని గోదాంగడ్డలో గల స్మశాన వాటిక చుట్టూ రక్షణ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారు పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ పొన్నం మొండయ్య-లక్ష్మి తో కలిసి వారు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో నాంపల్లి శ్రీనివాస్ - రేణుక 41వ డివిజన్ కార్పొరేటర్),చంద్రమౌళి (మాజీ కార్పొరేటర్),పండుగ నాగరాజు , బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులు, నగరపాలక సంస్థ అధికారులు స్థానిక కాలనీ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజను విజయవంతం చేశారు. స్మశాన వాటిక అభివృద్ధికి చొరవ చూపినందుకు స్థానిక ప్రజలు మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెల్ ఫోన్ దొంగతనం చేసి అందులో ఫోన్ పే నుండి డబ్బులు కాజేసిన వ్యక్తి అరెస్ట్



వేములవాడ,మే,18:ప్రజాజ్యోతి. చందుర్తి గ్రామానికి చెందిన రాజూరి మణికంఠ తన కుటుంబ సభ్యులతో తిరుపతి కి వెళ్ళి తిరిగి వస్తుండగా తిరుపతి రైల్వే స్టేషన్ ముందు విష్ణు నివాసంలో 09-04-2026 రోజున రాత్రి 9 గంటలకు తన మొబైల్ ఛార్జింగ్ పెట్టి పడుకోగా లేచి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన మొబైల్ దొంగలిచ్చి ఫోన్లో ఉన్న ఫోన్ పే ల నుండి 87,995 రూపాయలు తన ప్రమేయం లేకుండా నిందితుడి అకౌంట్ కి పంపించుకున్నాడు. అని తేదీ 07-05-2026 చందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా సిఆర్ నంబర్ 74/26 యు /సెక్షన్ 318(4) శీట బి ఎన్ ఎస్ /సెక్షన్ 66-ఁ శీట ×ుాచ్ష్ కేసు, నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చెయ్యగా నేరస్తుని యొక్క బ్యాంక్ స్టేట్మెంట్, కాల్ డాటా, లొకేషన్ ఆధారం గా నిందితుడుని గుర్తుంచి , విచారణ అనతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం ఈ రోజు కోర్ట్ కి పంపించుడం జరిగింది. ఈ సందర్భంగా కే రవీందర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ చందుర్తి ఇంస్టా, ఫేస్ బుక్ ,వాట్స్ అప్ , టెలిగ్రాం లాంటి సోషల్ మీడియా లో వర్క్ ఫ్రమ్ హోమ్ అని, పార్ట్ టైమ్ జాబ్ అని, రివ్యూ లు, పాయింట్స్ లాంటి వాళ్ల డబ్బులు వస్తాయి అని, ఏపీకే ఫైల్ , లింకుల వస్తే ఓ పెన్,/క్లిక్ చేయకుండా సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, కఠినమైన లాక్ మరియు ఫోన్ పే గూగుల్ పే లాంటి పేయింగ్ యాప్ లకు పాస్వర్డ్/పిన్లు తరచూ మారుస్తూ ఉండాలని, సెల్ ఫోన్ పోయిన వెంటనే సెయిర్ అప్లికేషన్/సైట్ ద్వారా బ్లాక్ చేసుకోవాల్సిందిగా లేదా 100 ద్వారా పిర్యాదు చేయచ్చు అని, అనధికారిక లావా-దేవీలు జరగడం ఆన్లైన్ లో డబ్బులు పోగొట్టుకున్నపుడు వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యాలి అని, ఈ సందర్భంగా తెలియజేశారు

## తెలంగాణ రక్షణ సేన పార్టీలో సీనియర్ జర్నలిస్టు ఎం డి మజీద్ చేరిక



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 18 (ప్రజాజ్యోతి ) తెలంగాణ రక్షణ సేన పార్టీలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మజీద్ సోమవారం హైదరాబాదులోని టిఆర్ఎస్ భవన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ మజీద్ తో పాటు సయ్యద్ లాల్ మొహమ్మద్, మహబూబ్ లు కూడా పార్టీలో చేరారు. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజలకు సేవ చేయడానికి ముందుండాలని ఈనెల 20 నుండి మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో జెండా పండుగలు నిర్వహించాలని నాయకులకు టిఆర్ఎస్ అధినేత కవిత ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అధికారంలోకొస్తే కవితక్క ఆలోచన విధానం ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని అధినేత కవితక్క నినాదం నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. 29 సంవత్సరాల నుండి జర్నలిస్ట్ ఫీల్డ్ లో ఉండి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పరోక్షంగా ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేయడం జరిగిందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ, రాష్ట్ర నాయకులుగా యూనియన్ లో పనిచేస్తూ జర్నలిస్టులకు కూడా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కూడా కొన్ని సంవత్సరాలు పనిచేసి ప్రత్యక్షంగా రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ దండెం ఆనంద్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీనా చారి, నాయకులు వర్ధ సతీష్ కుమార్, వినయ్, కదిరే భాస్కర్ గౌడ్, కూర సురేష్, సయ్యద్ జావిద్, సుధాకర్ శర్మ, సుమలత శర్మ, గుంటుక సంపత్, కుసుమ విష్ణు, దూస వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రారంభం

-పజల ఉపాధి స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరణ



గోదావరిఖని , మే 18 (ప్రజాజ్యోతి) గోదావరిఖనిలో జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి ఎల్ ఎఫ్ ఎస్) ప్రారంభమైంది. పి ఎల్ ఎస్ ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ హాజరై ఈ సర్వే ను ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సర్వేలో భాగంగా రామగుండంలో ప్రజల ఉపాధి పరిస్థితులపై సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ ని ఆమె కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందజేసి,సర్వే ప్రాముఖ్యతను వివరించారు. 2026 సంవత్సరానికి సంబంధించి ప్రజల ఉపాధి,నిరుద్యోగ పరిస్థితుల ు,స్వయం ఉపాధి అవకాశాలు,గిగ్ వర్కర్ల వివరాలను సేకరించడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాలు,పట్టణాల్లో ముందుగా సాధారణ వివరాలను నమోదు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మొబైల్ ట్యాబ్‌ల ద్వారా ఎంపిక చేసిన కుటుంబాల వద్ద మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదు చేయనున్నట్లు వివరించారు. కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల విద్యార్హతలు,చదువు మానేసిన వివరాలు,ఉన్నత విద్య,వృత్తి విద్యా కోర్సులు,ఉద్యోగాలు,స్వయం ఉపాధి,రోజువారీ కూలీ పనులు,వారానికి పని చేసిన గంటలు, అందుకున్న వేతనం వంటి అంశాలను నమోదు చేస్తామని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి ఆదాయ వివరాలతో పాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో పనిచేసే గిగ్ వర్కర్ల సమాచారాన్ని కూడా సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జొమాటో,స్విగ్గీ, రాపిడో,ఓలా,ఉబర్ వంటి ఆన్‌లైన్ సేవల ద్వారా ఉపాధి పొందుతున్న వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి ఉపాధి రంగంపై ఖచ్చితమైన సమాచారం అందుబాటులోకి వస్తుందని, భవిష్యత్ విధానాల రూపకల్పనకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిదురాల నాగరాజ ్,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మహేందర్,బిల్ కలెక్టర్ శ్రావణ్,మున్సిపల్ మెప్మా విభాగం అధ్యక్షురాలు పర్స రజిత,ఆర్పీ ఠాకూర్ నాగరాణి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా బారసా నాయకుల మధ్య ఘర్షణ స్వల్ప లాటిచార్జ్

**నేతన్న చౌక్ వద్ద భాజపా భారాసా నాయకుల ఫోటో పోటీ నినాదాలు..**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 18 (ప్రజాజ్యోతి)సిరిసిల్ల పట్టణంలో భారాస నాయకులు రెడ్డవెని గోపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నాకు పూనుకున్నారు 9 సంవత్సరాల క్రితం గ్లోబరేనా సంస్థ చేసిన నిర్వాకం వల్ల ఇంటర్మీడియట్ విద్యార్థులు 29 మంది చనిపోయారని అందుకు నైతిక బాధ్యత కేటీఆర్ వహించాలని కేటీఆర్ ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయాలని ఆరోపిస్తూ ధర్నా దిగారు భాజపా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున చేరుకొని కేటీఆర్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గత గత ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని గత ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు అన్యాయం జరిగిందని అనేకమంది చనిపోయ ారని అలాంటి విద్యార్థులకు న్యాయం జరగాలంటే కేటీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆరోపించారు అందుకు ప్రతిగగా బారసా చేనులు కూడా పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని 100 అడుగుల ఫ్లెక్సీ తో బండి సంజయ్ రాజీనామా చేయాలంటూ నిరసన చేస్తూ, బండి సంజయ్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున వినోదాలు చేశారు ఇరువర్గాలు గుమి కోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగాయి ఇరు వర్గాలు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఒకరు ఒకరు చూసుకుంటూ ధర్నాకు దిగడంతో పోలీసులు స్వల్ప లాటి ఛార్జ్ చేశారు కొంతమంది బారాస కార్యకర్తలు సొమ్మసిల్లి పడిపోయారు

# మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్ జి.లోకేష్

## -పాలకవర్గం,ప్రజలు,అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని సూచన



వేములవాడ,మే,18:ప్రజాజ్యోతి.వేములవాడ పట్టణం లో సోమవారం రోజున వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్గా జి. లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్కు చైర్మన్ పుల్కం రాజు స్వాగతం పలికి అభినందించారు. అనంతరం కమిషనర్ లోకేష్ చైర్మన్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, పారిశుద్ధ్య నిర్వహణకు, తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్కు సూచించారు. నిత్యం వేలాది మంది భక్తులు వచ్చే పుణ్యక్షేత్రం కావడంతో భక్తులకు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. వేములవాడ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ స్పష్టం చేశారు.?అనంతరం నూతన కమిషనర్ జి. లోకేష్ మాట్లాడుతూ... వేములవాడ మున్సిపాలిటీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. పట్టణ మున్సిపల్ పాలకవర్గ సహకారంతో, కౌన్సిలర్లు, అధికారుల సమన్వయంతో వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మున్సిపల్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందిస్తామని, పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా భయం.. ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి



కరీంనగర్ క్రైం,మే18,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీసుల వాహనాల తనిఖీల సమయంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకుంటారనే భయంతో వేగంగా పారిపోతూ ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున దుర్శేడ్ గ్రామ శివారులో జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున కరీంనగర్ రూరల్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో దుర్శేడ్ గ్రామంలోని గోపాల్పూర్ ఎక్స్రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తూరి చందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకొని పంచనామా నిర్వహిస్తున్నారు. అదే సమయంలో సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గున్నాల హరీష్ (31) తన ట్రాక్టర్లో అక్రమంగా ఇసుకను కరీంనగర్ వైపు తరలిస్తూ అక్కడికి చేరుకున్నాడు. పోలీసులు మరో ట్రాక్టర్ను పట్టుకున్నట్లు గమనించిన హరీష్, తాను కూడా పట్టుబడతాననే భయంతో ట్రాక్టర్ను యూటర్న్ తీసుకుని దుర్శేడ్ గ్రామం వైపు వేగంగా దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ లైట్లు ఆర్పేసి అతివేగంగా వెళ్లుతున్న హరీష్, దుర్శేడ్ గ్రామ శివారులోని కొత్త ఫ్లైఓవర్ బ్రిడ్జి దాటుతుండగా వాహనం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. అక్కడ ఉన్న బండరాయిని ఢీకొనడంతో హరీష్ ట్రాక్టర్ నుంచి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. ట్రాక్టర్ కొంతదూరం వెళ్లి ఆగిపోగా, ట్రైలర్లోని ఇసుక ఒకవైపు పడిపోయింది. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ నరేష్ సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని హరీష్ను అంబులెన్స్లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు హరీష్కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో తనపై రెండు కేసులు నమోదై ఉండటంతో, ఈసారి పట్టుబడితే ట్రాక్టర్ జప్తు చేస్తారనే భయంతో పారిపోతూ ప్రమాదానికి గురైనట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. హరీష్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బన్సాల్ కళాశాల యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**– ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్**

కరీంనగర్ టౌన్, మే 18(ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లాలో బన్సల్ కళాశాల యజమాన్యం తను ఆడిందే ఆటగా తప్పుడు ఫలితాల చూపెట్టి తదనంతరం బాన్సల్ కళాశాల యజమాన్యం జిల్లాలో బోర్డు తిప్పేయడంతో మళ్ళీ తోక పేర్లతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయాటానికి లేపిందన్నారుగతంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బన్సల్ కళాశాల యజమాన్యంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ ఇతరత్రా విద్యా అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు తద్వారా బన్సల్ కళాశాల యజమాన్యం వాళ్లు ఆడిందే ఆటగా ఇంటర్మీడియట్ ఫలితాలు అనంతరం బోర్డు తిప్పేసి విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మొండిచేయి చూపిందన్నారు ఈరోజు విద్యార్థుల జీవితం రోడ్డు పాలు కావటానికి కారణం విద్యాశాఖ అధికారులే కారణమని ఆసహనం వ్యక్తం చేశారు ఇసి మళ్ళీ తోక పేర్లతో ముందుకు వస్తున్న బన్సల్ కళాశాల యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని యుగంధర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చంచల మురళి పినమల్ల భాస్కర్ వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆన్లైన్ మందుల విక్రయాలను అరికట్టాలని తహసీల్దార్ పోలీసులకు పిర్యాదు చేసిన మెడికల్ షాపు యజమానులు



ఇల్లంతకుంట మే 19(ప్రజజ్యోతి) ఆన్లైన్ ద్వారా సాగుతున్న మందుల విక్రయాలను నిరసిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కెమిస్టుల సమ్మెకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల మెడికల్ షాపుల యజమానులు, కెమిస్టులు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆదివారం వారు మండల కేంద్రంలో విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమ్మెకు సంబంధించిన వినతిపత్రాన్ని ఇల్లంతకుంట మండల తహసీల్దార్ సురేష్కు, పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా కెమిస్టుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆన్లైన్ ఫార్మసీల వల్ల చిన్న స్థాయి మెడికల్ షాపుల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్ల పేరుతో స్థానిక వ్యాపారాలను దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. ఆన్లైన్ విధానం వల్ల నకిలీ మందుల విక్రయాలు పెరిగే ప్రమాదం ఉందని, ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి ఈ విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 20న చేపట్టనున్న సమ్మెకు ప్రజలు సహకరించాలని, అత్యవసర మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలపతి రెడ్డి, హరీష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నవీన్, రవీందర్ రెడ్డి, మహేందర్, రాజు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితక్క పార్టీలో సీనియర్ జర్నలిస్టు చేరిక.....



ఎల్లారెడ్డిపేట మే 18 (ప్రజాజ్యోతి )ఎల్లారెడ్డిపేట కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాజీదు సోమవారం హైదరాబాదులో టిఆర్ఎస్ భవన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జర్నలిస్టు మాజీదు తో పాటు లాల్ మమ్మద్, మహబూబ్ ను పార్టీలో చేరారు. పార్టీ కోసం అభివృద్ధి కోసం ప్రజల సేవ చేయడానికి ముందుండాలని ఈనెల 20 నుండి మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో జెండాపండుగ నిర్వహించాలని నాయకులు టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత ఆదేశించినట్టు తెలిపారురు. తెలంగాణ రక్షణ సేన పార్టీ పేద ప్రజల సంక్షేమం కి కృషి చేస్తుందన్నారు .అధికారంలోకి వస్తే కవిత ఆలోచన విధానం ఉచిత విద్యా, ఉచిత వైద్యం అందిస్తామని అధినేత కవితక్క నినాదం నచ్చి పార్టీలో చేరినట్టు తెలిపారు 15సంవత్సరాల నుండి సీనియర్ జర్నలిస్ట్ ఉండే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పరోక్షంగా ప్రజా సమస్యలపై పరిష్కారాన్ని కృషి చేయడం జరిగిందన్నారుస్త్ర. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ రాష్ట్ర నాయకులు యూనియన్లు పనిచేస్తూ జర్నలిస్టుగా కూడా సహాయ సహకారాలు జరిగిందన్నారు. ఎల్లారెడ్డి పేట ప్రస్తుతం అధ్యక్షులుగా కూడా కొన్ని సంవత్సరాలు పనిచేసిన ప్రత్యక్షంగా రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దండేవానందం, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్సింగ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ చారి ,నాయకులు వరద సతీష్కుమార్, వినయ్ ,కదిరి భాస్కర్ గౌడ్ ,సురేష్ ,సయ్యద్, జావీద్, సుధాకర్ శర్మ, సుమలత శర్మ ,కుసుమా విష్ణు, పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కలిసిన యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు అమిరీ శెట్టి భూమి రెడ్డ



బోయినపల్లి, మే18( ప్రజా జ్యోతి ): బోయినిపల్లి మండలం యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి తెలంగాణ రాష్ట్ర నూతన మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కరీంనగర్ నగరంలో నిర్వహించిన సన్మాన సభలో కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపినట్లు రానున్న రోజుల్లో మున్నూరు కాపుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్నూరు కాపు సంఘం యువనాయకులు పలువురు పాల్గొన్నారు.

## కోడిపందాలపై పోలీసుల మెరుపు దాడి -- 14 మంది అదుపులోకి

సుల్తానాబాద్, మే18: (ప్రజా జ్యోతి) కోడిపందాలు నిర్వహిస్తున్న గ్యాంగ్‌పై పోలీసులు మెరుపు దాడి చేసి 14 మందిని అదుపులోకి తీసుకున్న ఘటన ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శివపల్లి గ్రామ పరిధిలో కొంతమంది వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు సర్కిల్ పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడిపందాల్లో పాల్గొంటున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుంచి 7 ద్విచక్ర వాహనాలు, సుమారు రూ. 40,000 నగదు, 6 కోళ్లు, అలాగే ఒక ఎర్టిగా కారు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటన్నింటిని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారని తెలుస్తోంది. పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కోడిపందాలపై నిషేధం ఉన్నప్పటికీ కొన్ని గ్రామాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది.

## కొత్తపల్లి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

### కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ చేతుల మీదుగా ప్రారంభం




జమ్మికుంట, మే18 ( ప్రజాజ్యోతి ) జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి చౌరస్తాలో మడిపల్లి వాస్తవ్యుడు మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఐదో వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత – అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత అశోక్ మాట్లాడుతూ.. సామాజిక దృక్పథంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. వేసవి తీవ్రత పెరుగుతున్న సమయంలో ప్రజలకు చల్లని మినరల్ వాటర్ అందించడం మంచి సేవ అని కొనియాడారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ఒక లీటర్ వాటర్ బాటిల్ రూ. 20కు విక్రయిస్తున్న పరిస్థితుల్లో ఉచితంగా చల్లని మినరల్ వాటర్ అందించడం గొప్ప ఆలోచన అని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మహమ్మద్ రియాజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రంజాన్, పసర కొండ శ్రీనివాస్, ఫయాజ్, ఫరూక్, కుద్దుస్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



కరీంనగర్ బ్యూరో,మే 18(: ప్రజాజ్యోతి ) మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులై తొలిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన బొమ్మ శ్రీరామ్ కు కాంగ్రెస్ నాయకులు, కాపు సంఘ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. నగర శివారులోని ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద స్వాగతం తెలిపిన అనంతరం భారీ ర్యాలీగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా గార్డెన్‌కు చేరుకున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మాన సభకు మంత్రులు పొన్నం ప్రభాకర్‌అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యేలుమేడిపల్లి సత్యం ,కవ్వంపల్లి సత్యనారాయణ,మక్కాన్ సింగ్ ఠాగూర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బలహీన వర్గాల నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి, శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, బీసీ సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బొమ్మ వెంకన్న సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన వారసుడిగా బొమ్మ శ్రీరామ్‌కు కార్పొరేషన్ బాధ్యతలు రావడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కార్పొరేషన్లకు నిధులు, స్కాలర్‌షిప్‌లు, మెస్ ఛార్జీలు సమయానికి విడుదల చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలని, బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రకార్పొరేషన్ కార్యాలయాన్నికోకాపేటలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడం తన తండ్రి బొమ్మ వెంకన్న ఆశీర్వాదమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మున్నూరు కాపు కార్పొరేషన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదర్శులు రుద్ర సంతోష్, రహమతు హుస్సేన్, ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# ముత్తారంలో పోలీసు కార్డన్ సెర్చ్ విస్తృత తనిఖీలు..

-యువత చెడు అలవాట్లకు బానిసలు కాకూడదు, మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.
- సీఐ రాజు గౌడ్, ఎస్సై రవికుమార్..



ముత్తారం, మే 18: (ప్రజా జ్యోతి) రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు ముత్తారం మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం విస్తృత స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ముత్తారం ఎస్ఐ ఎన్. రవికుమార్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు,కాలనీలు, అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపట్టి నివాసితుల వివరాలు సేకరించారు. పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించారు. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, గుర్తింపు కార్డులను పరిశీలించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని తెలిపారు. మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు యువత మత్తు పానీయాలకు గంజాయి అలవాట్లకు పాల్పడకుండా తమ తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రజలకు అవగాహన చేశారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఇటీవల ప్రాంతంలో భద్రతా పరమైన చర్యలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసుల చర్యలతో మండల కేంద్రంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని సీఐ రాజు గౌడ్ అన్నారు. ఈ తనిఖీల్లో మంథని ఎస్ఐ రమేష్, రామగిరి ఎస్ఐ టి. శ్రీనివాస్, ఎస్ ఐ దివ్య,ఏఎస్ఐలు చంద్రమౌళి హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, కానిస్టేబుల్ రాజ్ కుమార్, వెంకట్ రెడ్డి, హోంగార్డు గోపాల్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## సెస్ పట్టించుకోలేదు ఎన్పీడీసీఎల్ అయినా పట్టించుకోండ

- మా ప్రాణాలకు విద్యుత్ లైన్ తో ముప్పు ఉంది

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో గూడెం బాలయ్య ఇంటి వద్ద గత సంవత్సరం 11 కేవీ విద్యుత్ వైర్ తెగిపోవడం వల్ల తృటి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు ఎన్నోసార్లు అక్కడి నుంచి విద్యుత్ లైన్ లు మార్చాలని సెస్ కి విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం చలనం చూపించలేదు సెస్ నుంచి ఎన్పీడీసీఎల్ కు మారిన ఈ సంస్థ ఇప్పటికైనా తొలగించాలని జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు



# నేరేళ్ళ గ్రామంలో వానాకాలంలో పండించే వరి సన్న రకాలపై అవగాహన



తంగళ్ళపల్లి మే18 (ప్రజా జ్యోతి) రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు సంయుక్తంగా నేరెళ్ళ గ్రామ రైతులకు వానాకాలంలో చేసే సాగు పంటల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ టి అరుణ్ బాబు మాట్లాడుతూ వరి,పత్తి మరియు మొక్కజొన్న పంటలలో యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. యూరియా వాడకాన్ని తగ్గించుకోవడానికి రైతులు తమ పొలంలో జనుము మరియు జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులను,జీవన ఎరువులను,సేంద్రీయ ఎరువులు వాడటం ద్వారా అవి పంట దిగుబడిని పెంచడమే కాకుండా భూమిని కూడా సారవంతం చేస్తాయని చెప్పారు. సాధారణంగా తెలంగాణలో వరి పంట 50 % పైగా ఉండటం వలన ఇది భూమి సారవంతంని దెబ్బతీస్తుంది కాబట్టి రైతులు వరి పంటలకు బదులుగా పప్పు ధాన్యాలు వంటి పెసర,మినుము,బొబ్బర్లు మరియు నూనె గింజలు వంటి కుసుమ,ప్రొద్దుతిరుగుడు,ఆముదము,ఆవాలు సోయాబీన్ వంటి పంటల వైపు వెళ్లాలని సూచించారు,ఇది రైతులకు లాభాన్ని ఇవ్వడమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన సన్న వరి రకాలు కూనారం వరి,తెలంగాణ సోనా,సిద్ధి మరియు సాంబ మసూరి పంట రకాలను సాగు చేయాలని సూచించారు. రసాయనాలను అధిక మొత్తంలో కాకుండ అవసరమైన మేరకే వినియోగించాలని,సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు చెప్పారు. నీటి వినియోగం ఆరుతాడి మరియు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల ద్వారా తగ్గించుకోవాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చుని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సంజీవ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు చెప్పిన పద్ధతులను రైతులు వానాకాలంలో అవలంబించి సాగు ఖర్చులు తగ్గించుకుంటూ లాభాలను పొందాలని చెప్పారు ఉద్యయన శాఖ వారు ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు,రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినందుకుగాను రైతులు వ్యవసాయ శాఖ వారికి అదేవిధంగా శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు జగజీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి అరుణ్ బాబు, వ్యవసాయ అధికారి కే సంజీవ్,వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక,నేరెళ్ళ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్,ఉప సర్పంచ్ రాజమణి,లక్ష్మీనర సింహం,కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి రాకేష్,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## –రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,మే,18:ప్రజాజ్యోతి. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారుచందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాహాజరైలబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంలబ్ధిదారులకునూతన వస్త్రాలనుఅ ందజేశారుఈసందర్భం ంా మాట్లాడుతూ,పేదల సొంతింటికలనునిజంచేయడమేప్రభుత్వలక్ష్యమనిపేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌర వప్రదమైననివాసం కల్పించే దుకుప్రభుత్వంకట్టుబడ ఉందన్నారుప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలనుప్రజలు ద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# భూమి కబ్జా యత్నంపై కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు

జమ్మికుంట, మే18 ( ప్రజాజ్యోతి ) : జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేన కొమురమ్మ తన సొంత స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వినతిపత్రం సమర్పించి న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 3972/2025కు సంబంధించిన తమ భూమిలో ఆత్మకూరు రాజయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమంగా ప్రవేశించి గోడ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ వివాదంపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, హుజురాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఐఏ నెం. 7605/2026, ఓఎస్ నెం. 950/2026 కేసుల్లో తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసిందని వివరించారు. అయినప్పటికీ కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా గోడ నిర్మాణాన్ని కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు కోర్టు ఉత్తర్వులు సమర్పించినప్పటికీ తగిన రక్షణ కల్పించడం లేదని,




తప్పుడు కేసులతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ అక్రమ నిర్మాణాన్ని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు

# అక్రమ చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోవాలి

**– అటవీశాఖ అధికారికి ఆర్‌జీఎన్ హ్యూమన్ రైట్స్ వినతిపత్రం**



తంగళ్ళపల్లి మే 18(ప్రజా జ్యోతి)తంగళ్ళపల్లి మండలంలో ఆర్‌జీఎన్ హ్యూమన్ రైట్స్ సభ్యులు పర్యటించి అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పెద్ద పెద్ద వృక్షాలను ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేస్తున్నారని ఆరోపించారు. దళారులు అక్రమంగా చెట్లను నరికివేసి పెట్టుబడులు లేకుండానే భారీగా సొమ్ము చేసుకుంటు న్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై అటవీశాఖ అధికారులు పట్టించుకోకుండా చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తంగళ్ళపల్లి మండలంలో ప్రకృతిని జోరుగా నేలమట్టం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 40 నుంచి 50 డిగ్రీల వరకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు చెట్ల నరికివేత కూడా ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఇది ఒక హెచ్చరిక అని,రానున్న రోజుల్లో చెట్లు లేకపోతే ఇతర దేశాల్లోలాగే ఆక్సిజన్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తవచ్చని హెచ్చరించారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం,ప్రజలపై సమానంగా ఉందని ఆర్‌జీఎన్ ఉమెన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. అక్రమ చెట్ల నరికివేతపై వెంటనే చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ డి. మహిపాల్,వేములవాడ ఇంచార్జ్ రామకృష్ణ,కొనరావుపేట ఇంచార్జ్ మురళి,సభ్యులు పి. రామకృష్ణ,బి. శ్రీనివాస్,సిరిసిల్ల ఇంచార్జ్ పంజా బాలరాజు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును లక్ష్యానికి అనుగుణంగా వేగవంతం చేయాలి

## : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**-ఫార్మర్ రిజిస్ట్రీలో రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి**

**-95 శాతం నమోదును పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి**

**-తక్కువ నమోదు ఉన్న క్లస్టర్లపై ప్రత్యేక దృష్టి సారించాలి**



పెద్దపల్లి, ప్రతినిధి మే-18 ప్రజా జ్యోతి; జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీపై సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పీపీబీ హోల్డర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా 80 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును 95 శాతానికి చేర్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకొని అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా నమోదు శాతం తక్కువగా ఉన్న క్లస్టర్లపై ప్రత్యేక దృష్టి సారించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎం మార్క్ ఫెడ్ గౌరీ నాగేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి ఆర్థిక సహాయ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహణ



రాయికల్, మే 18 (ప్రజా జ్యోతి) స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆశిస్తున్న ఎస్సీ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్ అభ్యర్థుల కోసం మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, బ్యాంకర్లతో పాటు సంబంధిత అధికారులు పాల్గొని అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు మొత్తం 48 దరఖాస్తులు రాగా, 43 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అలాగే మైనారిటీ కార్పొరేషన్‌కు మొత్తం 40 దరఖాస్తులు అందగా, 37 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

## కిషోర బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

**బస్తీ దవాఖానలో రక్తహీనత, డయాబెటిస్‌పై అవగాహన**



రాయికల్, మే18 (ప్రజా జ్యోతి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ కేంద్రంలోని బస్తీ దవాఖానలో సోమవారం కిషోర బాలికలకు రక్తహీనత (అనీమియా), డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ఎం‌ఓ డా. కస్తూరి రేవతి మాట్లాడుతూ కిషోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తీవ్రంగా ఉన్న బాలికలను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యుడు డా. సబీర్ మొహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్టాఫ్ నర్స్ వసంత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు, కిషోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## మేమున్నాం సభ్యుడి సేవా స్ఫూర్తి



కొడిమ్యాల, మే 18 ,(ప్రజాజ్యోతి): మండల కేంద్రానికి చెందిన గర్భిణి మహిళ బోదాసు రాజవ్వకు అత్యవసరంగా రక్తం అవసరమవడంతో మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మొగిలిపాలెం శ్రీనివాస్ స్పందించారు. సంస్థ సభ్యుడు ముమ్మాడి రవిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి రక్తదానం చేయించారు. ఇది రవి చేసిన 10వ రక్తదానం కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన సేవా భావాన్ని సంస్థ సభ్యులు అభినందించారు.

# సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యమైన భవిష్యత్



గొల్లపెల్లి మే 18 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారుఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రసాయన ఎరువులు పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు భూమి ఆరోగ్యం కాపాడడంతో పాటు నాణ్యమైన విషరహిత ఆహార ఉత్పత్తుల కోసం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు జీవ ఎరువులు జీవ నియంత్రణ పద్ధతులు పంటల మార్పిడి సేంద్రియ ద్రావణాల వినియోగం వంటి పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని వివరించారు అదేవిధంగా యూరియా అధిక వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు సూచనలు అందించారువిశ్వవిద్యాలయం విడుదల చేసిన మెరుగైన వరి రకాల సాగు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక నేల పరీక్షల ప్రాముఖ్యతపై కూడా రైతులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీమతి భవ్య టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్ ఎంఏవో కరుణ ఏఈవో ఫిర్దోస్ గ్రామ సర్పంచ్ సాల్లూరి శోభన్ గౌడ్ రాజేందర్ రెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడారుఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు రైతులు కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు

# మతపరమైన నిబంధనలు తొలగించాలి

**– ప్రజావాణిలో హెచ్‌ఆర్‌ఏసీఏ సభ్యుల వినతి**



**కొడిమ్యాల, మే 18, (ప్రజాజ్యోతి):** షెడ్యూల్డ్ క్యాస్ట్ ఆర్డర్--1950లోని మతపరమైన నిబంధనలు పూర్తిగా చట్టవిరుద్ధమని, వాటిని వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు మానవ హక్కుల నేర నిరోధక సంఘం సభ్యులు వినతి పత్రం సమర్పించారు. మతం మారిన దళితులను ఎస్సీ జాబితా నుంచి తొలగించడం ద్వారా వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని, ఎస్సీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఏ మతాన్ని ఆచరించినా ఎస్సీ హోదా కోల్పోకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21, 25 ప్రకారం సమాన హక్కులు కల్పించాలని కోరారు. ఎస్సీలు బానిసలు కాదని, ద్వితీయ శ్రేణి పౌరులు అంతకంటే కాదని పేర్కొన్నారు. ఓసీ, బీసీ, ఎస్టీ వర్గాలకు ఉన్న తరహాలోనే ఎస్సీ వర్గాలకు కూడా సమాన హక్కులు, స్వేచ్ఛ కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఏసీఏ జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా, సభ్యులు చిర్ర డేవిడ్ రాజు, చిర్ర చింటు, బొడ్డెల్లి స్తెఫను, చిర్ర దాస్, ఎలగుర్తి జాన్సన్ కిరణ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**– రైస్ మిల్లుల వద్ద ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**

**–జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**



**ప్రజా జ్యోతి, కోరుట్ల రూరల్ మే 18.** సోమవారం కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, రాజరాజేశ్వర రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా కొనుగోళ్లు కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాల్లో హమాలీలను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచి, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు తదితర డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేసి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు సరైన సమాచారం అందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని, ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు అధికారులతో సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. ధాన్యం అన్లోడింగ్‌లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డీటీ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు అక్కల్ లేదు..

## ఎమ్మెల్యేను రాజకీయంగా నగ్నంగా చేస్తా: ఎంపీ ధర్మపురి అరవింద్ ధ్వజం... రేవంత్ రెడ్డి మోదీ దగ్గర బిచ్చగాడిలా అడుక్కుంటున్నాడు... కాంగ్రెస్ రంగు పూసుకుంటే కుదరదు.. ఎస్పీకి హెచ్చరిక.. జగిత్యాల బీజేపీ కార్యాలయంలో ఎంపీ అరవింద్, బోగ శ్రావణి మీడియా సమావేశం



జగిత్యాల ప్రతినిధి,మే18 (ప్రజాజ్యోతి): జగిత్యాల ఎమ్మెల్యే ఇగో (అహంకారం) వల్ల, ఆయన తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాల వల్ల స్థానిక విద్యా సంవత్సరం ఒక ఏడాది వెనక్కి పడిపోయిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తీవ్రంగా మండిపడ్డారు. జగిత్యాల జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణితో కలిసి ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీసు అధికారులపై ఎంపీ అరవింద్ నిప్పులు చెరిగారు.

**కవీ స్కూల్ స్థలంపై ఎమ్మెల్యే డ్రామాలు..**

దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాలకు (ఖ.ఎ) 5 నుంచి 10 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తుంటే, జగిత్యాలలో మాత్రం కేవలం రెండు ఎకరాలు ఇప్పించడమేంటని ఎంపీ ప్రశ్నించారు. ఈ ప్రతిపాదన కచ్చితంగా రిజెక్ట్ అవుతుందని తెలిసి కూడా ఎమ్మెల్యే కావాలనే డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కనెక్టివిటీ, ఎక్సెబిలిటీ ఉండాలనే ఉద్దేశంతోనే తాము 'చల్ గల్' ప్రపోజల్ పెట్టామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థలం రాకముందే టెండర్లు, బడ్జెట్ ఎలా ఫైనల్ అయ్యాయో ప్రజలుఆలోచించాలన్నారు. "బీఆర్ఎస్ లో పుట్టి పెరిగినోళ్లు బావిలోని కప్పల లెక్కనే బతుకుతారు. ఎమ్మెల్యే వి చాలా స్కామ్ లు ఉన్నాయి, ఒక్కొక్కటి బయట పెడతా. బిడ్డా.. నిన్ను రాజకీయంగా నగ్నంగా చేసే వరకూ వదిలిపెట్టను" అని ఎంపీ హెచ్చరించారు.

**రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌లపై ఘాటు విమర్శలు..**

రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు అస్సలు అక్కల్ లేదని, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక వేస్ట్ గాడంటూ ఎంపీ అరవింద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కేసీఆర్‌కు టికెట్లు అమ్ముకున్నాడని ఆరోపించారు."బిచ్చగాడు రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ దగ్గరఅడుక్కుంటున్నాడు.. వీని దగ్గర పైసలు ఎక్కడివి?" అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్‌లకు సంబంధించి 2021లోనే ఫైనల్ రిపోర్ట్ ఇచ్చిందని, మోదీ తెలంగాణకు 3 కారిడార్లు కేటాయించారని గుర్తు చేస్తూ.. "ఎట్లా తెచ్చినవ్? తొండలను చూసి ఏమన్నా బుల్లెట్ ట్రైన్ అనుకున్నావా రేవంత్?" అని ఎద్దేవా చేశారు.

**ఖాకీలపై కాంగ్రెస్ రంగు.. ఎస్పీకి వార్నింగ్..**

జగిత్యాల ఎస్పీ తీరుపై ఎంపీ అరవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎస్పీ గారూ.. ఈ నౌకరి ఎక్కడి నుంచి తెచ్చుకున్నావు? ఈ రోజు నీకు తప్పక గుర్తుంటుంది. ఐపీఎస్ చదివి పాసై కాంగ్రెస్ రంగు పూసుకుంటా అంటే కుదరదు" అని హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యక్రమాలకు అనుమతులు ఇస్తూ, బీజేపీకి ఎలా రిజెక్ట్ చేస్తారని, అన్నింటికీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు.?

**సంజయ్ కుమార్ ముమ్మాటికీ బీఆర్ఎస్‌కే..**

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ త్వరలోనే ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడం ఖాయమని ఎంపీ జోస్యం చెప్పారు. "టీఆర్ఎస్ (బీఆర్ఎస్)ను ఎందుకు వదిలినవ్? పార్టీ ఎందుకు మారినవ్? కాంగ్రెస్ లో చేరి నువ్వు జగిత్యాలకు చేసిన అభివృద్ధి ఏంటిది?" అని నిలదీశారు. సంజయ్ కుమార్, అరవింద్ ధర్మపురి రాజకీయం ఏంటో ఇవాళ చూస్తారని.. రాజకీయం బారాబార్ చేస్తామని, సొల్లు పురాణం మాట్లాడటం బంద్ చేయాలని హెచ్చరించారు. విద్యా సంవత్సరం వృధా కానివ్వనని, రెండేళ్లు లేట్ అయినా మంచి స్థలంలోనే కేంద్రీయ విద్యాలయాన్ని పెట్టి తీరుతామని, దీనివల్ల జగిత్యాల ప్రాంతంలోని సగానికి పైగా సామాన్య ప్రజలకు అవకాశం ఉంటుందని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

## కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి:

### మాజీమంత్రి జీవన్ రెడ్డి డిమాండ్..

**జగిత్యాల ముప్పాల చెరువు వద్ద స్థానిక రైతులతో కలిసి భారీ ధర్నా...**







జగిత్యాల రూరల్, మే18(ప్రజాజ్యోతి): జగిత్యాల అర్బన్ మండలం రఘురాములకోట శివారులోని ముప్పాల చెరువు, ఒర్రెలు కబ్జాకు గురి కావడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, స్థానిక రైతులు, జెడ్పీ మాజీ తొలి చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులు, కుంటలను కాపాడుతామని చెప్తున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ మాటలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీయించి, వాటిని అద్భుతంగా పునరుద్ధరించారని ఆయన గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ సరిహద్దుల్లోని ముప్పాల చెరువు, మోతె చెరువు, కండ్లపల్లి చెరువు, చింతకుంట చెరువులు ప్రస్తుతం తీవ్ర ఆక్రమణలకు గురి అవుతున్నాయని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణదారులు చెరువు వాగులను, ఒర్రెలను యథేచ్ఛగా మట్టితో పూడ్చివేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ముప్పాల చెరువుకు చెందిన సుమారు 100 ఎకరాల భూమి కబ్జాకు గురి అయిందని, చెరువుకు నీటిని తెచ్చే ఒర్రెలు సైతం మాయమైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.?రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఈ ధర్నాతో దిగివచ్చిన సంబంధిత ప్రభుత్వ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మట్టితో పూడ్చిన కాలువలలో నుండి మట్టిని వారం రోజుల్లోగా పూర్తిగా తొలగించి, కాలువలను, ఒర్రెలను యథావిధిగా పునరుద్ధరిస్తామని అధికారుల బృందం నిరసనకారులకు స్పష్టమైన హామీ ఇచ్చింది. దీంతో రైతులు, నాయకులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి



కొడిమ్యాల, మే18,(ప్రజాజ్యోతి):మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ఉన్న పైప్‌లైన్‌పై బాసం భాగ్యమ్మ అక్రమంగా మట్టి పోయడంతో పైప్‌లైన్ పగిలి లీకేజీ ఏర్పడిందని తెలిపారు. ఇదే పైప్‌లైన్ ద్వారా గ్రామానికి తాగునీటి సరఫరా జరుగుతోందన్నారు. లీకేజీ మరమ్మతుల కోసం గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లగా సంబంధిత మహిళ పనులను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఎంపీఓ, ఎంపీడీఓలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు. సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాలపల్లి గ్రామాన్ని సందర్శించిన కోరుట్ల సీఐ.





భీమారం, మే18 (ప్రజాజ్యోతి) మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం రత్నాలపల్లి గ్రామంలో మేడిపల్లి పోలీస్ వారు ఏర్పాటు చేసిన సామాజిక అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ గారు పాల్గొని ప్రజలను ఉద్దేశించి సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తో పాటు, కానిస్టేబుల్ నాగరాజు, రాజలింగంపేట గ్రామ సర్పంచ్ చారి, ఉపసర్పంచ్ రాజు, నీరటి మల్లేశం, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా 20న మెడికల్ షాపుల బంద్



రాయికల్, మే 18 (ప్రజా జ్యోతి) రాయికల్‌లో ఈనెల 20న నిర్వహించన ్న మెడికల్ షాపుల బంద్‌కు సహకరించాలని కోరుతూ సోమవారం రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నాగార్జున, ఎస్ఐ సుధీర్ రావులకు వినతిపత్రం అందజేశారు. ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థలు అవ లు చేస్తున్న అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గరిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మందులు అవసరమైన ఎ ారు ఒకరోజు ముందుగానే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. బంద్‌ను విజయవంతం చేయడానికి ప్రతి మెడికల్ అసోసియేషన్ సభ్యుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిపురం గణేష్, సభ్యులు గద్దల శ్రీనివాస్, రంజిత్, నాగమల్ల శ్రీకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్‌సర్క్యూట్‌తో ఈతవనం దగ్ధం.. నాలుగోసారి ప్రమాదం!





**రాయికల్, మే 18 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని ఇటిక్యాల శివారులో ఉన్న ఈతవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వనంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేలాది ఈత చెట్లు కాలిబూడిదయ్యాయి. ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇది నాలుగోసారి కావడంతో గీతాకార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ శిథిలావస్థకు చేరిందని, వెంటనే మార్చాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. మంటలు వ్యాపించడంతో వాటిని ఆర్పేందుకు ప్రయత్నించిన గీతాకార్మికుల పనిముట్లు కూడా పూర్తిగా దగ్ధమై ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎండల తీవ్రతకు తోడు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా గీతాకార్మికుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గీతాకార్మికుల సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్, మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి గీతాకార్మిక కుటుంబానికి రూ. 1 లక్ష చొప్పున తక్షణ పరిహారం అందించాలని, ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌ను 48 గంటల్లో తొలగించాలని, ఈతవనాల వద్ద వేసవి కాలంలో ప్రత్యేక అగ్నిమాపక భద్రత చర్యలు చేపట్టాలని కోరారు.

## బీర్ పూర్ పీఎస్ పరిధిలో పోక్సో కేసు నమోదు

**బీర్‌పూర్, మే 18 (ప్రజా జ్యోతి):** 17 ఏళ్ల మైనర్ బాలికను పెళ్లి పేరుతో నమ్మించి, శారీరకంగా లొంగదీసుకుని మోసం చేసిన ధర్మపురి మండలానికి చెందిన తట్ల సాగర్ (22) అనే యువకుడిపై బీర్ పూర్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జగిత్యాల రూరల్ సీఐ దామెర సుధాకర్ నేర స్థలాన్ని సందర్శించి కీలక ఆధారాలు సేకరించారు. ఈ దర్యాప్తులో సీఐతో పాటు బీర్ పూర్ ఎస్ఐ రాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండలంలో గుడుంబా విక్రేతలపై కేసు నమోదు: ఎస్ఐ సబ్బని రాజు హెచ్చరిక

**బీర్‌పూర్, మే 18 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కోల్వాయి గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల నిఘాలో భాగంగా గ్రామానికి చెందిన సూర వెంకటి, చెట్లపల్లి ఎల్లయ్యల వద్ద గుడుంబా లభ్యమవడంతో, దానిని స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో గుడుంబా తయారీ, అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఈ సందర్భంగా బీర్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ సబ్బని రాజు పేర్కొన్నారు. ఉపాధి పేరుతో గుడుంబా తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడటం సమాజానికి శ్రేయస్కరం కాదని ఆయన హితవు పలికారు. గుడుంబాను తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. అక్రమంగా గుడుంబా వ్యాపారం చేసే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్లు కూడా చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో రాయికల్ ఎల్లమ్మ పట్నాల వేడుకలు ప్రారంభం

**రాయికల్, మే 18 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 20వ తేదీ నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయని గౌడ సంఘం అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్నాల కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ బుధవారం గంగస్నానాలు, ప్రత్యేక పూజలతో వేడుకలు ప్రారంభమవుతాయి. 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జోగు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 24వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి పోచమ్మ బోనాల కార్యక్రమం జరగనుంది. 25వ తేదీ సోమవారం పుట్ట బంగారం, మహా అన్నప్రసాదం, లంద పూజలు నిర్వహించడంతో పాటు రాత్రి ఎల్లమ్మ బోనాలు నిర్వహించనున్నారు. 26వ తేదీ మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు వైభవంగా జరుగనున్నాయి. అలాగే 25వ తేదీన మహా అన్నప్రసాద కార్యక్రమం కూడా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బండి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

### గ్రీవెన్స్ డేలో 13 మంది అర్జీదారుల నుండి ఫిర్యాదుల స్వీకరణ

### సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల టౌన్, మే18 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమంలో భాగంగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్వయంగా బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను కూలంకషంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం వహించరాదని, క్షేత్రస్థాయి విచారణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, వినతులను స్వీకరించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ పునరుద్ఘాటించారు.



# జగిత్యాల కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలి: కలెక్టర్‌కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లేఖ






**జగిత్యాల టౌన్, మే18 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ జగిత్యాల శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ విషయమై ఆయన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు జిల్లాలోని అన్ని వైపుల నుండి వచ్చే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో మొదట చల్ గల్ వద్ద ఉన్న వాలంతారీ వారి ఆధీనంలోని వ్యవసాయ క్షేత్రంలో 5.00 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రతిపాదించారు. వాలంతారీ శాఖ అధికారులు కేవలం 2.00 ఎకరాల భూమిని మాత్రమే కేటాయించారు. ఈ స్థలం కేంద్రీయ విద్యాలయం యొక్క భవిష్యత్తు అవసరాలకు సరిపోదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నెం. 437 లో 6 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే బాగుంటుందని సూచించారు. కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి నర్సింగాపూర్ శివారులోని ఈ 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి, ఆ విషయాన్ని కేంద్రీయ విద్యాలయ అధికారులకు కూడా తెలియజేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలెక్టర్‌ను కోరారు.